**Movie:** Aawaara (2010) **Song:** Chiru Chiru Chiru Chinukai Kurisaave **Lyricist:** Chandra Bose

**Singers:** Tanvi Shah, Hari Charan **Music Director:** Yuvan Shankar Raja

---

చిరు చిరు చిరు చినుకై కురిసావే మరు క్షణమున మరుగై పోయావే

నువ్వే ప్రేమ బాణం నువ్వే ప్రేమ కోణం పువ్వై నవ్వగానే గాల్లై ఎగిరెను ప్రాణం

చెయ్ చెయ్ చెలిమిని చెయ్ అంటూ హృదయం పలికినదే

సై సై సరసకు సై అంటూ పాదం కదిలినదే ఎదనే నీతో ఎత్తుకెల్లావే

చిరు చిరు చిరు చినుకై కురిసావే మరు క్షనమున మరుగై పోయావే

దేవత తనే ఒక దేవత ముఖాముఖి అందమే చూడగా ఆయువే  చాలునా

గాలిలో తనే కదా పరిమళం చెలి సఖి అనుమతే అడగక పూవులే పూయునా

సిగలో కురులే మేఘాలల్లే ఆడేవేల గుండెల్లోనా మెరుపే మెరిసే చూపే మైమరచే

చెలి చెక్కిల్లే ముద్దుల్తోనే తడిమెయ్యలా చెంగు చెంగు అడుగుల్లోనా మువ్వై మది మురిసే

ఎదనే తనతో ఎత్తుకెళ్ళిందే చెయ్ చెయ్ చెలిమిని చెయ్ అంటూ హృదయం పలికినదే

సై సై సరసకు సై అంటూ పాదం కదిలినదే

తోడుగా ప్రతి క్షణం వీడక అనుక్షణం ఆమె తో సాగనా ఆమె నా స్పందనా

నేలపై పడేయక నీడనే చక చక చేరనా ఆపనా గుండెలో చేర్చనా

దారం బదులు ప్రాయంతోటే కట్టేసిందే గాయం లేక కోసేసిందే హాయిగా నవ్వేసిందే

నాలో నేను మౌనంగానే మాటాడేస్తే మొత్తం తను వింటూ వుందే తీయగా వేదిస్తుందే

ఎదనే తనతో ఎత్తుకెళ్ళిందే చెయ్ చెయ్ చెలిమిని చెయ్ అంటూ హృదయం పలికినదే

సై సై సరసకు సై అంటూ పాదం కదిలినదే

చిరు చిరు చిరు చినుకై కురిసావే  మరు క్షణమున మరుగై పోయావే   ॥2॥

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy